మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.


"ఇంట్లోనే వున్నావన్నమాట!"

పేపర్లోంచి తల బయట పెట్టి చూసాడు రామం.

"ఉండవనుకున్నా" అంటూ చొరవగా లోపలికొచ్చాడు గోపాలం.

"కూర్చో" కుర్చీవైపు చూపిస్తూ అన్నాడు. చాలాకాలం తరువాత మిత్రుడ్ని చూసిన ఆనందం ఆ కళ్లల్లో.

# ఏది న్యాయం?



"ఏదీ తీరడంలేదు" కూర్చుంటూ అన్నాడు.

"అంత తీరికలేని పనులేమిటో?" అంటూ ఇంట్లోకి పోయాడు భార్యకి కాఫీ పెట్టమని చెప్పడానికి.

"తీరికలేని ఉద్యోగమైపోయింది. ఏం పని లేనట్టే వుంటుంది, ఎప్పుడూ పనే" తను చేసే ఉద్యోగం మీద అసంతృప్తిని వెళ్లగక్కాడు గోపాలం.

"తప్పేదేముంది?" లోపలి నుండి వస్తూ అన్నాడు రామం.

"నాకు కుదరడంలేదు సరే నువ్వయినా అలా సాయంత్రం ఇంటివైపు రావొచ్చుగా!"

"ఎక్కడా? సాయంత్రం రిహార్సల్స్ తోనే సరిపోతోంది."

"నువ్వీ నాటకాలాడడం మానవా?" వేళాకోళంగా అన్నాడు గోపాలం.

"ఆదివారాలు కూడా ఆ నాటకాలతోనే సరిపోతుంది. ఛస్తున్నానన్నయ్యా ఈయనతో" రామం భార్య వస్తూ అంది. ఇద్దరికీ కాఫీ ఇచ్చింది.

"ఏమ్మా కులాసానా" నవ్వుతూ పలకరించాడు.

"వదిన్ని కూడా తీసుకురాకపోయావా అన్నయ్యా" అంది.

"ఏదో వంట హడావుడిలో వుందమ్మా."

ఖాళీ కప్పులు తీసుకుని రామం భార్య లోపలకు వెళ్లింది.

-యం.లూకా

"ఏమిట్రా విశేషాలు?" ఆంధ్రదేశంలో తొంభై శాతం మంది ప్రజలు అడిగే అతి సాధారణ ప్రశ్న అడిగాడు రామం.

"పెద్దగా ఏమీలేవుగానీ చిన్న పనిమీద వచ్చా."

"పనిమీద వచ్చావా? రోడ్డుమీద కాదా?" వేళాకోళంగా అన్నాడు.

"అబ్బా! నీ నాటకాల భాష ఆపరా బాబూ" చిన్నగా నవ్వుతూ అన్నాడు గోపాలం.

"సరే చెప్పు" వినడానికి సిద్ధపడ్డాడు రామం.

"మా బావమరిది లేడూ!"

"ఏమో ఉన్నాడో లేడో నాకేం తెలుసు?"

రామం హాస్యధోరణిని పట్టించుకోకుండా గోపాలం చెప్పుకుపోతున్నాడు.

"వాడు ఒక చిట్‌ఫండ్ కంపెనీలో సభ్యుడు. ఆ చిట్ పాడాడు. దానికి ష్యూరిటీగా ఇద్దరు గవర్నమెంటు ఎంప్లాయిస్ ఉండాలి. ఒకటి నేనూ..."

"రెండోది నేను సంతకం పెట్టాలంటావు. ఏదీ ఆ కాగితం?"

కొండంత బరువు దిగినట్లు నిట్టూరుస్తూ చిట్ తాలూకు కాగితాలిచ్చాడు గోపాలం.

"గోపాలం! నీకూ నాకూ ఉన్న అనుబంధానికి ఇక్కడ సంతకం పెట్టూ అనాలిగానీ నాన్చడం బాగాలేదు" నిష్ఠూరంగా అంటూ సంతకంచేసిన కాగితాలు గోపాలానికిచ్చాడు రామం.

గోపాలం వాళ్లన్నయ్య రాజకీయంగా బాగా పలుకుబడి కలిగిన వ్యక్తి. రామం ట్రాన్స్‌ఫర్ విషయంలో వాళ్లన్నయ్యకు చెప్పి గోపాలమే దగ్గరుండి పనంతా చేయించాడు. ఇప్పుడు రామం వున్న ఊళ్ళోనే ఉద్యోగంచేస్తూ ఖాళీ టైములో తనకిష్టమైన నాటకాలాడుకుంటూ సుఖంగా ఉన్నాడంటే దానికి కారణం గోపాలమే.

"సరే వస్తారా, వస్తానమ్మా" అంటూ లోపలికి కేకేసి బయల్దేరాడు గోపాలం.

"వస్తూ వుండు" అంటూ గేటుదాకా వచ్చి సాగనంపాడు రామం.

"నమస్కారం రామం బాబూ!"

వెనక్కి తిరిగి చూసాడు. అంజయ్య వస్తూ కనిపించాడు.

"రావయ్యా రా. ఏమిటీ బొత్తిగా ఆఫీసు దగ్గర కూడా కనిపించడంలేదు."

"కుదరడం లేదు బాబూ. చాకిరీ ఎక్కువైంది."

ఇంట్లో కొచ్చారు. అంజయ్య క్రింద కూర్చున్నాడు. తనెదురుగా కుర్చీలో కూర్చోమన్నా కూర్చోడని రామానికి తెలుసు. రామం కంటే అంజయ్య కనీసం పదేళ్ళు పెద్దవాడు. రామం వాళ్ళ ఆఫీసు పక్కనే చిన్న ఇల్లు. సాధారణ పరిచయమే కానీ గొప్ప అనుబంధముంది ఇద్దరికీ.

"రామం బాబూ... పొలం..."

"ఆ మర్చిపోయా. ఎలా వుంది నీ పొలం?"

"దానికి పురుగు మందు రేపన్నా కొట్టకపోతే ఏమీ మిగిలేటట్టులేదయ్యా" భారంగా అన్నాడు అంజయ్య.

"మరి కొట్టెయ్" తేలిగ్గా అన్నాడు రామం.

"వారంరోజుల్నుంచి తిరుగుతున్నా బాబూ వెయ్యి రూపాయలకోసం. ఎక్కడా అప్పు పుట్టలా" రాష్ట్రంలో రైతు దీనస్థితికి దర్పణంగా ఉన్నాడు అంజయ్య.

రామం ఏం మాట్లాడలేదు.

"ఈసారి కూడా తమరే సర్దితే గింజలమ్మి... వడ్డీ కలిపి..." రామం వడ్డీ తీసుకోడని తెలిసి కూడా అన్నాడు.

"నెల సగం దాటింది. ఇప్పుడెక్కడియ్యి..."

"అది కాదు బాబు... చేను దక్కదయ్యా..." దాదాపు ఏడుపు గొంతుతో అన్నాడు.

ఇంతకుముందు ఒకటి రెండుసార్లు రామం ఆదుకున్నాడు. అంజయ్య కూడా నమ్మకంగా తిరిగిచ్చేవాడు. ఎదుటివాళ్ళు కష్టాల్లో వుంటే తట్టుకోలేడు రామం. నెలాఖరుదాకా ఇంటి ఖర్చులకని వుంచుకున్న వెయ్యి రూపాయలు ఇచ్చాడు. దాదాపు కన్నీళ్లతో దండం పెడుతూ వెళ్లాడు అంజయ్య. రామం తృప్తిగా నిట్టూర్చాడు.

★★★

గోపాలం, రామం ఒకటి రెండుసార్లు బజార్లో కలుసుకున్నారు. మామూలు విషయాలు మాట్లాడుకున్నారు. అంజయ్య ఎప్పుడో తీరికున్నప్పుడు రామాన్ని పలకరించేవాడు ఆఫీసుకొచ్చి.

గోపాలం బావమరిది కోసం ష్యూరిటీ సంతకం పెట్టిన చిట్ కంపెనీ నుంచి ఆరువేలు కట్టమని రామానికి నోటీసొచ్చింది. అది తీసుకెళ్లి గోపాలానికి చూపించాడు.

"నువ్వేమి బెంగ పెట్టుకోకు. మావాడు కడతాడ్లే" అన్నాడు గోపాలం.

అంజయ్య కలుస్తున్నాడు, పొలం విషయం చెప్తున్నాడు. కానీ డబ్బు ప్రసక్తి రాలా.

కొన్ని నెలల తరువాత మరలా చిట్‌ఫండ్ కంపెనీ నుంచి పదిహేనువేలు కట్టమని నోటీసొచ్చింది.

"అబ్బే వాళ్ళు అట్లా పంపుతుంటారు. మావాడు కట్టేస్తాడ్లే" తేలిగ్గా నవ్వుతూ అన్నాడు గోపాలం. మారు మాట్లాడకుండా ఇంటికొచ్చాడు





## ఓటమి

"మీరు మీ మనసులో నా గురించి ఏమనుకుంటున్నారో ఖచ్చితంగా చెబితే నాకేమిస్తారు?" అడిగింది భార్య.

"వెయ్యి రూపాయలిస్తాను" అన్నాడు భర్త.

"అయితే వినండి. 'నేను కాబట్టి ఈ మహాతల్లితో వేగగలుగుతున్నాను' అనుకుంటున్నారు. యామై కరెక్ట్?" అన్నది భార్య.

భర్త వెయ్యి రూపాయలామెకిచ్చి మారు మాట్లాడకుండా అక్కడ్నించి వెళ్లిపోయాడు.


## అదీ విషయం

"నువ్వు ఎన్ని తప్పులు చేసినా మీవారు క్షమించేస్తుంటారా? అంటే అంత సహృదయులా?" వినీల అడిగింది సుశీలని.

దానికి సుశీల ఇలా బదులిచ్చింది "గాడిద గుడ్డు. క్షమించకపోతే నేను కుళ్ళబొడవనూ?"

– పరిమళా కిశోరి
(మేడిబావి)





రామం. బైట మెట్లమీద ఎవరో కూర్చుని ఉన్నారు.

"ఎవరూ?" పలకరించాడు.

"బాబూ! సూసి శానాళ్లయిందిగా. తమరు బైటికి పోయారని అమ్మగారు సెప్తే ఈడనే కూకో నుండా!"

"లోపలకు రా."

స్టీలు కేరేజీతో లోపలికొచ్చాడు అంజయ్య.

"కంటికి కరువయ్యావే" నిష్ఠూరంగా అన్నాడు రామం. అంజయ్య ఏమీ మాట్లాడలా.

"ఏంటి అంజయ్యా! నీరసంగా వున్నావు?"

"ఒక సిన్న యిసయం" నసుగుతూ అన్నాడు.

"చెప్పు" అన్నాడు రామం.

"మరీ... ఈ ఏడూ ఒక్క గింజకూడా ఇంటికి రాలేదయ్యా."

"అయ్యో మరెట్లా?" అసంకల్పితంగా అన్నాడు.

"అదికాదయ్యా. తమరి డబ్బులు ఇప్పట్లో ఇయ్యలేను. రెండు నెల్లాగి బర్రెగొడ్డు అమ్మేద్దామనుకుంటున్నాను. అప్పుడిస్తా. పైగా ఇంటిదాని ఆరోగ్గెం కూడా బాగాలే" బాధగా అన్నాడు.

రామం మాట్లాడడానికేముంది పరిస్థితి అట్లా ఉంటే.

"మా సెట్టుయ్యి తాటిముంజెలు బాబూ... కోసి తీసుకొచ్చా."

"ఎందుకు చెప్పూ."

"అదేంటి బాబూ... అమ్మగోరూ..." అంటూ లోపలికెళ్లి ఖాళీ కేరియర్‌తో బయటకొచ్చాడు.

కాసేపు కూర్చుని ఆ విషయాలు, ఈ విషయాలు మాట్లాడి వెళ్తుంటే రామం ఒక యాభై రూపాయలు చేతిలో పెట్టాడు. ఓ పట్టాన తీసుకోవడానికి ఇష్టపడలా అంజయ్య. అభిమానం కలవాడు.

***

"ఎవరండీ ఇంట్లో?"

"ఎవరూ?" అంటూ బైటికొచ్చాడు రామం.

"మీరేనా రామంగారు. ఇక్కడ సంతకం పెట్టండి" అంటూ సంతకం పెట్టించుకుని ఒక కవరిచ్చి వెళ్లాడు కోర్టు గుమస్తా.

కవరు చించాడు. గోపాలం బావమరిది చిట్ డబ్బులు కట్టనందుకు రామాన్ని కోర్టుకు హాజరు కమ్మంటూ నోటీసు. చిరాకు పుట్టింది రామానికి. ఈ విషయం గట్టిగా మాట్లాడాలని ఆఫీసు నుంచి నేరుగా గోపాలం వాళ్ల ఇంటికి వెళ్లాడు.

"నాక్కూడా వచ్చింది రామం. ఈ మధ్య డబ్బులు కడతానన్నాడు. మరి కట్టలేదేమో. సర్లే. నెలాఖరున కోర్టుకు హాజరవుదాం. ఏమీ అనుకోకూ."

"సరే వెళదాంలే" నీరసంగా బదులిచ్చి వెనుదిరిగాడు.

ఇద్దరూ నెలాఖరున కోర్టుకు వెళ్లారు. ష్యూరిటీ సంతకం పెట్టిందీ లేందీ జడ్జి విచారించాడు. ఒప్పుకున్నాడు రామం.

"తరువాతేం జరుగుతుంది?" అమాయకంగా అడిగాడు కోర్టు నుంచి తిరిగివస్తూ.

"అబ్బే! ఏం జరగదు. ఎందుకూ ఒక్క వారంలో మావాడు కట్టేస్తాడుగా" నమ్మకంగా చెప్పాడు గోపాలం. అతనిలో వచ్చిన మార్పు కలవరపెట్టింది రామాన్ని.

"సారీ రామం... నిన్ను కోర్టుదాకా రప్పించాను."

"అబ్బే ఫర్వాలేదు" గొర్రెలాగా తలూపి ఇంటికొచ్చాడు.

***

ఆఫీసులో పని చేసుకుంటున్నాడు రామం. కోర్టు గుమస్తా వచ్చి ఒక కవరు చేతిలో పెట్టాడు. ఈనెలనుంచి జీతంలో వెయ్యి రూపాయలు కట్ చేస్తున్నట్లు, అందుకేమైనా అభ్యంతరాలుంటే కోర్టులో చెప్పుకోమని ఉంది అందులో.

"ఏమిటీ రామం ఇది?" ఆఫీసరు పిలిచి అడిగాడు. ఆయన చేతిలో కూడా ఒక కాపీ వుంది.

"ఇప్పుడేం చేయాలి సార్" అయోమయంగా అడిగాడు.

"చెయ్యడానికేముంది? నీ జీతంలో వెయ్యి రూపాయలు రెండు సంవత్సరాలు కట్ చేసి కోర్టుకు కట్టమని ఉందందులో" కాగితం చూపిస్తూ అన్నాడు. గోపాలం కనీసం మర్యాదకు కూడా రామాన్ని కలవలేదు.

***

ఆరునెలల నుంచి రామం జీతంలో వెయ్యి రూపాయలు కట్ అవుతోంది. ఆఫీసులో స్టాఫ్ వేళాకోళం ఎక్కువైపోయింది.

ఇంట్లో కూడా ఈ విషయం చెప్పలేదు.


ఏదో స్నేహధర్మంగా ష్యూరిటీ సంతకం పెడితే ఇంతగా మెడకు చుట్టుకుంది. రామానికి మనశ్శాంతి పూర్తిగా కరువైంది. డబ్బులు పోవడం కంటే గోపాలం వైఖరి ఎక్కువ బాధ కలిగించింది. అతనుగానీ అతని బావమరిదిగానీ ఎక్కడా వారి పద్ధతి సరిదిద్దుకోలా. ఎదుటివాడికి ఇబ్బంది కలిగిస్తున్న స్పృహ వున్నట్లు లేదు. గోపాలం ముఖం కూడా చూడబుద్ధి



## సరికొత్త రికార్డు

పొడవాటి జుట్టుతో రికార్డ్సు సృష్టించే వాళ్ళు కొందరైతే ఆ జుట్టుని కారులకి, లారీలకి, బస్సులకు కట్టుకుని వాటిని లాగి రికార్డులు సృష్టించేది మరికొందరు. అలాగే మీసాలు కూడా పెంచి మరికొందరు రికార్డు సృష్టించారు. అయితే కాన్పూర్‌కు చెందిన రాధాకాంత్ వాజ్‌పేయి అనే అతను తన చెవి వెంట్రుకలను పెంచేసి రికార్డు సృష్టించాడు. కిరాణా దుకాణపు ఓనరైన ఇతనికి తన చెవి వెంట్రుకలే ఇలాంటి పేరు ప్రఖ్యాతులు తెచ్చాయని, గిన్నిస్ బుక్‌లో స్థానం కల్పించాయని మురిసిపోతున్నాడు. గత సంవత్సరం 10.2 సెంటీమీటర్ల చెవి వెంట్రుకలు పెంచిన ఘనత భోపాల్‌లోని త్యాగి రికార్డు సృష్టించగా ఈసారి కాన్పూర్‌లోని రాధాకాంత్ 13.2 సెంటీమీటర్ల పొడవుతో రికార్డును బద్దలు కొట్టాడు.

– [illegible]







## ద్విపాత్రాభినయం

పెళ్ళెప్పుడు లాంటి ప్రశ్నలుంచి విముక్తురాలైంది రమ్యకృష్ణ. సినీతారలు నటుల్ని, దర్శకుల్ని పెళ్లాడడం మామూలే. 'చంద్రలేఖ' చిత్రంనుంచీ రమ్యకృష్ణ, కృష్ణవంశీల మధ్య ప్రేమ చిగురించింది. అప్పటినుంచి ఇప్పటివరకూ తెరవెనుక సాగిన ఈ అంకం ఇప్పుడు వేద మంత్రోచ్చారణల మధ్య సింపుల్‌గా పెళ్ళిచేసుకోవడంతో ముగిసింది. పెళ్లి అయిపోయి సంసారంలో ఇమిడిపోకుండా రమ్య ఇప్పుడు మళ్లీ రాజేంద్రప్రసాద్‌కి, దొందూ దొందే చిత్రంలో శ్రీహరికి జంటగా నటిస్తోంది. పెళ్లి తరువాత ఆమె నటనా జీవితం ఎలాంటి మలుపు తిరుగుతుందో ఈ చిత్రాలే నిరూపిస్తాయంటున్నారు. ఏమైనా మంచి గ్లామర్ ఉన్న తార అటు భార్యగా, ఇటు నటిగా ద్విపాత్రాభినయం చేస్తూ ఏ పాత్రకి ఎలాంటి న్యాయం చేస్తుందో చూడాల్సిందే.

కావడంలేదు రామానికి.

అదే సమయంలో అంజయ్య గుర్తుకొచ్చాడు. 'డబ్బులు తీసుకుని చాలా కాలమయిందే. కనీసం కనిపించడంలేదు' మనసులో అనుకున్నాడు.

'ఇలా అయితే లాభంలేదు. డబ్బు విషయం గట్టిగా మాట్లాడాల్సిందే' అనుకుని గోపాలం వాళ్లింటికి వెళ్లాడు.

"రా... రామం. ఏమిటి విశేషాలు?" ముభావంగా అడిగాడు గోపాలం.

"మరీ...అదీ...నా జీతంలో..."

"ఆ...నాక్కూడా కట్టవుతోంది."

"నీకంటే తప్పదు. నాకేం సంబంధం?" మనసులో అనుకున్నాడు రామం.

"చూడు రామం. నీ డబ్బులెక్కడికీ పోవు. తెచ్చిస్తాను" సూటిగా చెప్పాడు గోపాలం.

రామం ఏమీ మాట్లాడలేదు.

గోపాలం రామాన్ని పట్టించుకోకుండా ఇంట్లోకెళ్లాడు. రామానికి చిర్రెత్తుకొచ్చింది. కోపం దిగమింగుకుని ఇంటి దారి పట్టాడు. 'ఎంత స్నేహితుడైనా ఇంతగానా వాడుకునేది?' కసిగా అనుకున్నాడు. మానవ సంబంధాలమీద కోపమొచ్చింది. విసవిసా నడుచుకుంటూ వెళ్తున్నాడు.రోడ్డు పక్కన మందుల షాపు దగ్గర అంజయ్య చేతిలో డబ్బుతో కనిపించాడు. అంజయ్యను చూడగానే ఆవేశం పెరిగిపోయింది.

"ఇదిగో అంజయ్యా" కోపంగా పిలిచాడు.

"నమస్కారం బాబు."

"సర్లేగానీ...డబ్బులియ్యి."

"అయ్యా...కొన్నాళ్ళాగి..."

"అదిగో వున్నాయిగా" కసిరాడు. గోపాలాన్ని ఏమనలేక అణచుకున్న కోపం ఒక్కసారి బైటపడింది.

"అయ్యా ఈ డబ్బులు... ఈ డబ్బులు..." ఆందోళనగా ఏదో చెప్పబోయాడు.

"సర్లే. ఇటివ్వు" అంటూ లాక్కున్నాడు రామం.

"బాబూ... ఈ డబ్బులతో..."

రామం గబగబా వాటిలో వెయ్యి తీసుకుని మిగిలినవి అంజయ్య చేతిలో పెట్టాడు.

"అయ్యా రామం బాబు...వీటితో..."

'మెత్తగా ఉండి వంచితనానికి పోతే ప్రతి ఒక్కడూ ఆడుకునే వాడే' మనసులో ఉక్రోషంగా 'అనుకుంటూ ఇంటిదారి పట్టాడు.

అంజయ్య నిశ్చేష్టుడయ్యాడు.

***

రెండురోజులయింది.

ఆఫీసులో కూర్చుని పని చేసుకుంటున్నాడు రామం. పక్కనే వున్న అంజయ్య వాళ్ల ఇంట్లోంచి పెద్దగా ఏడుపులు వినబడుతున్నాయి. ఉండబట్టలేక వెళ్లాడు. పంచలో శవం. పక్కనే గుడ్లనీరు కుక్కుకుంటూ కనిపించాడు అంజయ్య. రామాన్ని చూసి లేచాడు.

"మా ఇంటిది బాబూ. కడుపులో గెడ్డకి వారం కితమే ఆపరేషన్ సెయ్యాలన్నాడు డాక్టర్. లేకపోతే బతకదన్నాడు. మూడేలు కావాలన్నాడు. బర్రెగొడ్డమ్మి ఆడా ఈడా అప్పులడుక్కుని తీసుకునిపోతంటే తమరు నా సేతిలోయి లాక్కుంటిరి. ఆ డాక్టరు బాబు రూపాయి తగ్గినా ఆపరేషన్ సెయ్యనన్నాడు. మళ్లా డబ్బులు కూర్చుకునేసరికి దాని పేనం పోయింది బాబూ. అల్పాయుష్కురాలు. అర్ధాంతరంగా పోయింది. పెళ్లానికి పేణం మీద కొత్తే కాసుకోలేని అసమర్దపోణ్ణి బాబూ...అసమర్ధపోణ్ణి" భోరున విలపించాడు అంజయ్య.

ఛెళ్ళున చరిచినట్టయింది రామానికి. చుట్టూ వున్న వాళ్ళు తనని గుచ్చి గుచ్చి చూస్తున్నట్టనిపించింది. కాళ్లీడ్చుకుంటూ ఆఫీసులోకొచ్చి కూలబడ్డాడు.

'తను డబ్బులు అనాలోచితంగా లాక్కోబట్టి సరైన సమయానికి ఆపరేషన్ జరగక మరణించింది అంజయ్య భార్య. కనీసం అంజయ్య చెప్పేది కూడా తను వినిపించుకోలా. ఆ డబ్బు లుంటే బతికేది. అంటే పరోక్షంగా తనే కారణం' ఆలోచనలతో రామం హృదయం బరువెక్కింది.

'గోపాలం ఇంతకన్నా ఎక్కువ బాధపెట్టాడు. అయినా తను ఏమీ అనలేకపోయాడు. ఎందుకని? వాళ్ళ పలుకుబడివల్లా? మరి అంజయ్యమీద పడి లాక్కోగలిగానుగా? బ్యాక్‌గ్రౌండ్ ఏమీ లేకపోవడంవల్లా? అంటే సమాజంలో వాళ్ళ సాంఘిక స్థాయిని బట్టి తను ప్రవర్తించాడు' ఈ ఆలోచనలతో కుమిలిపోయాడు రామం. ఆఫీసులో ఉండలేక ఇంటికొచ్చాడు రామం.

'వాయిదాలు కట్టకుండా తనచేత కట్టిస్తున్న గోపాలం బావమరిదిది న్యాయమా?'

'కనీసం గోపాలాన్ని నిలదీయలేని తన అసమర్థత న్యాయమా?'

'సామాజికంగా, ఆర్థికంగా అండదండలులేని, తనంటే ఎంతో అభిమానంతో ఉండే బలహీనుడి దగ్గర విచక్షణ లేకుండా ప్రవర్తించి అతని భార్య చావుకి కారణమైన తనది న్యాయమా?

ఏది న్యాయం? ఏది న్యాయం?

రామం తల బద్దలైపోతోంది.

★

